## గొప్పవారితో గుసగుసలు

# అల్లసాని పెద్దన

కీ॥ శే॥ శ్రీ వారణాసి శ్రీనివాసరావు

[హంపీ – మాతంగపర్వతంమీద నున్న ఆలయం డాబామీద కూర్చుని నేను పద్యాలు చదువుతూంటా. క్రింది పద్యం నాల్గవపాదం చదువు చుండగా పెద్దనార్యుడు పైనుండి దిగుతారు.]

నే: "హితుడవు చతురవచోనిధి
వతులపురాణాగమేతిహాసకథార్థ
స్మృతియుతుడ వాంధ్రకవితా
పితామహుండ వెవ్వ రీడు పేర్కొన నీకున్"

పె: మా పద్యమే చదువుతున్నావే.

నే: (లేచి నమస్కరిస్తూ) చదవడ మేమిటి. ఒగ్గ టనుంచి తమ కోసం తదేకధ్యానం చేస్తుంటే!

పె: ఎంత తొందరగోయ్ నీకు! నీవు మంత్రం చదివి ఆహ్వానించిం దెక్కడ మేం వచ్చేటందుకు! రెంటికీ కొంచెమైనా అవకాశ ముండొద్దూ స్వర్గంనుంచి దిగి రావడానికి? అక్కడ బృహస్పతి సభలో నుండగా నీ పిలుపొచ్చె. వెంటనే వారి సెలవు పుచ్చుకుని బయల్దేరాం! ఏమిటీ వేగిరా నిక్కారణం?

నే: తర్వాత మనవి చేసుకుంటా. పినవీర భద్రయ్యగారు చెప్పారేదో కవిత్వ విషయమక్కడు పన్యసిస్తారని. నే వినగూడింపైతే కొంచెం సెలవిస్తురూ. తమవంటివారితో సంభాషించడమన్నా, తమరు చెప్పేది వినడమన్నా నాకు పరమానందం.

పె: (ఆసీనులై, నన్ను కూర్చుండ నియమించి) ఏముందోయ్, మేం పదిమాటలవాండ్లం గాని, పది మాట్లన్నవాండ్లంగాని కాం. ఏదైనా అంటే, ఆలోచించుంటామో, లేదో మాకే తెలీదుగాని, అది శిలాక్షరంలాగ శాశ్వతమైంది. ("కవిత్వమెట్లాగుండాలో చెప్పమని" అంతా అడిగితే) "బృహస్పతిగా రెదుటే"నని మేమంటే, "మీ భూలోకంలో నెట్లాగుండాలనుకుంటారో వినాలని" వారంటే, "అయ్యా, తమవంటి సర్వజ్ఞులకది చెప్పాలా; ఐనా తమ సెలవైంది కాబట్టి చెప్తానని" అప్పుడు చెప్పిన ఉత్పలమాలిక చదివాం.

నే: ఏదండీ తమ కాంధ్రకవితాపితామహ బిరుదు నిప్పించిందేనా!

పె: ఔను.

నే: విని వారేమన్నారండీ, బృహస్పతి గారు?

పె: ఏమంటారోయ్? పెద్దలెవరన్నా యేమైనా అనేట్టు మన మెప్పుడేం జెప్పామేం జేసామోయ్? 'బాగుంది. వేమైనా అంతే చెప్పేవాండ్లమన్నారు.

నే: వారూ అంతే చెప్పేవాండ్లమన్నారు! తమకు మల్లే శృంగారరసాన్నే హరిపించే వాండ్లమేనన్నారు?!

పె: ఏమిటీ వెర్రిప్రశ్న? మరొక రసంతో కవితాతత్త్వం దింపడమెల్లాగా? వారూ దేవతలనా నీ సందేహం! దేవతలకుమటుకు శృంగార రసమంటే అభిమానం లేదనుకున్నావా?

నే: ఔనౌను. అప్సరసలు, నందనవనం వగైరా...

పె: ఇదుగో, నీకొంచెం కొంటెతనమున్న దనుకుంటాం! వారూ అంతే చెప్పేవాండ్లమన్నారా అనడంలో మనకంటే వారధికులని వ్యంగ్యించావ్. అప్సరసలు వగైరా అనడంలో వారూవంటి వాండ్లన్నావ్. నీ వనుకుండే శృంగార రసమనుకున్నావ్.

నే: తమ మాలికలోదంతా శృంగార మైతే నేనన్న దానికంటే దేమి యుండండీ?

పె: అసలు మామాలిక నీరసమైందీ? అనంతా పచ్చిబూతనుకున్నావా? కవిత్వ మనుభవవేద్యమేగాని వర్ణించడానికి వీలైంది కాదని మాభావం. అనుభవవేద్య మంటే యెట్లాంటిది అనేదానికి మన శరీరానుభవంలో నానందస్థాయి కందే శృంగారావస్థలాంటి దన్నాం. కేవల భౌతికానుభవమేనా అనుకోకుండా, ఆంధ్రంలో సంస్కృతం పచరించిన పట్టుల నిట్లా గుండా లన్నప్పుడు ధ్యాత్మికానంద స్థాయికూడా అంటుతూండాలనిసూచించాం. మరొక విశేష ముంది దాన్లో: భౌతికానుభవ మిట్లా గుంటుం దని అచ్చ తెలుగులో నిరూపించాం. ఆధ్యాత్మికానుభవ మిట్లా గుండా లని సంస్కృతంలో నిరూపించాం. ఇక దాన్లో పలుకుల పొంకాలు, గతుల పొంకాలు. రీతుల పొంకాలు పరస్పర ముంకువలుగా నుండా లని సూచించాం. ఈ సారస్య మంతా అంతర్గ్భితంగా నెందు కమర్చారంటే కవిత్వం గూఢతా తేటతనం గలిసుండా లని మరొక సందర్భంలో జెప్పాంగా!

నే: అబ్బా! ఇవంతా ఆ సభవారి కందరికీ అర్థమైందండీ భూలోకంలో జెప్పినపుడు?

పె: ఏమిటా ప్రశ్న? ఏదైనా ఉపన్యసించేటప్పుడు వట్టి పొడి మాటలందరికీ అర్థమౌతాయా? ఆనాడు రాయలసభలో కవులూ, పండితులూ, చొక్కపుద్ది అయిన వ్యవహర్తలు అనేకు లున్నారు. వారందరికి సారస్యమంతా కాకపోయినా కొంతైనా తెలుసుంటుంది. అందరికి నన్నయభట్టనట్లు అక్షరరమ్యత ఆదరణీయమై వుంటుంది.

నే: అప్పుడేనాండీ, తమర్ని రాయలవారు బహూకరించింది.

పె: ఔను; నీవు పైనన్న బిరుదు, గండపెండేరం ఇచ్చారు.

నే: ఇచ్చారేమిటి? వారే స్వయంగా తొడిగారనుకున్నారే?

పె: తొడ గొచ్చినమాట వాస్తవమేగాని, మేం వారించి అందుకుని తొడుక్కున్నాం.

నే: తమ రన్నట్లా బహూకరించడ మందరికీ అంటే సభలో నెక్కువమంది, కష్టమేనాండి?

పె: ఎంత క్లిష్టం నీ ప్రశ్న! సభలో నెంతమంది కిష్టమో ఎట్లా తేల్చేది? మీ కాలంలో లాగా చేతు లెత్తించడంగాని కాగితమ్ముక్కల మీద వ్రాయించడంగాని అప్పు డుండేదికాదు. ఏదైనా సభలో నెవరికైనా యిష్టం లేకుంటే లేచి, అడ్డం తగిలి వాదించేవారు. అప్పుడే వాక్యార్థమో, సమస్యాపూరణమో ఇత్యాది కలాపం జరిపి పదమందీ నిర్ణయించేవారు. అట్లాటి వాదన మేమీ జరగలేదు. ప్రభువు పండితుడు కవి. ఉన్నవాండ్లలో పల్వురు ఒకళ్ళొకళ్ళను తీసిపోయేవారు కారు. ఎవరూ అభ్యంతరపెట్టలేదు కాబట్టి మాకు స్వీకరింపక తప్పిందికాదు. ఇంతకూ మేం బిరుదులు కావా లన్నామా, పెండేరాలు కావా లన్నామా? ఏమిటో వాట్లో నేముంది?

నే: అదేం తాతగారూ, మీ కవంటే నిరసనా?

పె: నిరసన నెట్లాగన్నా, స్వీకరించిన తర్వాత; నిర్లక్ష్య మనొచ్చు. అవి లేకపోతే నేం కవికి సమకాలంవారి గౌరవమే నూలుకోయ్. తాత్కాలికసుఖదాయకమైనా శాశ్వత సుఖమియ్యదు. వచ్చేతరాల్లో ఆంధ్రలోకమంతా గౌరవించే ఆదరంతో అట్లాటివి దెబ్బై వేల బిరుదులు, లక్ష పెండేరాలు తులతూగలేవు. వ్యాస వాల్మీకులు, కాళిదాసాది మహాకవులు, మన కవిత్రయంవారు, శ్రీనాథుడు మొదలైన మహామహులు వారి కొచ్చిన గౌరవం వారియాత్మల కెంత తృప్తిగా వుంటుందో! పైవారంతా తమ కాలాల్లో నేదో పేరుపడ్డవారే గాని తర్వాత వచ్చిన పేరే వారికింపుగా వుంటుందని నామతం.

నే: శ్రీనాథుడంటే జ్ఞాపక మొచ్చింది. వారు తమ కభిమానకవా?

పె: అభిమానకవంటే!

నే: వారి కవిత్వమంటే తమకున్న గౌరవ మితర్ల కవిత్వంమీద లేదా? అని

పె: ఆ విషయం నిర్ణయించే దెట్లా?

నే: అంతకంటే తేలికప నేముందండీ? వారి పోకళ్ళకు మల్లే పోకళ్ళు నవరించడం? వారి పద్యాలవంటి వాటినే గూర్చడం. కొన్ని కొన్ని చోట్ల వారి మాటల్నే వాడడం లోనైనవి.

పె: హుఁ, (కొంచెముండి) నీవన్న శ్రీనాథుండి పోకళ్లు, పద్యాలు, మాటలు మాలో గన్పించే మాట నిజమే కావచ్చుగాని, అట్లాటి పోకళ్ళు మేం బోలేక పద్యాల్లో యలేక మాటలు గూర్చలేక పోతే తప్ప మా యిద్దర్లో నెక్కువ తక్కువ లెట్లా నిర్ణయిస్తారు. ఒక్కొకసారి ఆయా విశేషాలు మే మనుకోకుండా దొర్లుండవచ్చు, దానికేం? కవిత్వం వాక్కుతో సంబంధించింది. మనిషిని బోలిన మనుష్యు లున్నట్లు వాక్కును బోలిన వాక్కుండగూడదు? ఇంతకు మాలో నాయా విశేషా లెట్లా వున్నాయ్? కొన్ని పట్ల వారివానికన్నా బాగున్నాయేమో? దీనికంతా కీలకం కేవలకల్పన మెవరితరం? బ్రహ్మతరమేమో ముందు నిర్ణయించు. ఏవో అక్కరమాలిన పరిశోధనలు చేయకుండా గ్రంథాన్ని సమగ్రంగా జూచి దానిమీద స్వాభిప్రాయం దెల్పుకుని తగిందా, తగందా అని తేల్చాలికాని యెందుకోయ్ యీకుంటి సందేహాలు. మరొకటి: వారు మీ కభిమానకవా, అంటే, మిగతావారు కారేమో ననే ధ్వనిలేదూ, మీకాలం వాండ్లకెందుకోయ్ యీ అనవసర ప్రయాసా?

నే: అట్లాగంటే యెట్లాగండీ? అట్లాటి విమర్శ లేకపోతే భాషాప్రపంచ మెట్లా బాగుపడుతుంది; వృద్ధౌతుందండీ?

పె: (ఆశ్చర్యంతో) ఏమిటీ! భాషాప్రపంచ మెట్లా బాగుపడుతుంది, వృద్ధౌతుందీ! ఓసి, మీ విమర్శలు బంగారంగానూ! భాషాప్రపంచ మేమిటి? ఎక్కడిదీ నవిలాసం? ఎవడు దాన్ని మొదట వాడింది? సరే వాఙ్మయం గావాడేదు! సరే! పెద్దన్న శ్రీనాథుడి పద్యాల్లాటివి ఫలానా ఫలానా వ్రాసాడు, ఫలానా ఫలానా పోకళ్ళుపోయ్యాడు. ఫలానా ఫలానా మాటలు వాడాడు అని అవన్నీ పోగుచేసి ఒక గ్రంథం చేస్తారు! దాని ఉద్దేశం అట్లా చేయకూడదు, చేసిందానికి పెద్దన బండారం బైటబడిందికదా, అమ్మ నాయనో, మనగతీ యింతే ఔతుందని ముందువాండ్లంతా హడలిపోయి జాగ్రత్తపడ్తారు? ఆ విధంగా వాఙ్మయం బాగుపడ్తుందీ? అట్లా కూర్చిన గ్రంథాలవల్లేకాని వాఙ్మయం వృద్ధౌతుందీ?! ఔరా, ఔరా రోంత కట్టు తప్పిందాంగ్రం. అవును ఏమౌతుంది.: ప్రభు వెవ్వడూ లేడూ! ఎవడికి వాడే మొనగాడైనాడు!

నే: (గుటకమింగి) తెల్లవాండ్లంతా అట్లా విమర్శిస్తారు.

పె: పై పెచ్చొకటి! ఇదుగో ఇట్లా చూడు. మీరంతా వాండ్ల చదువుల్లదివితే వాళ్లతో వాండ్ల వాఙ్మయంమీదనే దండెత్తండి మీకు పుణ్య ముంటుంది మా మీదికి రాకండి' ఔరా బాగుపడడంట, వృద్ధికావడంట!

నే: చిత్తం. తమకు కోప మొస్తూంది.

పె: ఇదొకటి! మాకేం కోపం, మేం విస్తుబోయి కొట్టుకుంటూంటే!

నే: సరే పోనీండి. (కొంచెముండి) తాతగారూ, మనుచరిత్రను రాయలవారు రాయమన్నారా, మీరే వ్రాస్తామన్నారా?

పె: (ఆశ్చర్యార్థకంగా చెయ్యెత్తి) యివ్వేం ప్రశ్నలోయ్! అవతారికలో నేమన్నాం?

నే: దాన్లో నేమంటేనే. కవులంతా కల్లోచ్ఛాయన్లా?

పె: ఎట్లా! అట్లాగే మేమూ వ్రాసుంటాము నా? మీ కాలంలో అబద్ధా లాడ్డానికి జంకరనుకుంటా. మాకేం కర్మం? మానోట అబద్ధంరాదు. రాయలవారొకనాడు సభలో రాయమన్నారు రాసాం. అంతే జరిగింది. మిగతా కవులవిషయం ఎత్తావు కాబట్టి చెప్తా విను వారికొచ్చిన కలలవిషయం. అసలా సంప్రదాయ మారంభించి నాయన తిక్కనగారు. ఆయనకు కల నిజంగా వచ్చుంటుందని నా నమ్మకం. అదెట్లాగో యిప్పుడే తెలుస్తుంది. ఎవరైనా కొందరు వారూ, నీరూ అట్లా వ్రాసారకదా. బాసుంటుందని! వ్రాసారేమో కాని చాలావరకవి నిజమైయుండొచ్చు. కల లప్పుడు అభూతకల్పనలు కాలేవు. అస లభూతకల్పన సృష్టిలో లేదు. ఏదో వ్రాద్దామని సంకల్పించుకున్నవారికి "తిక్కనమహానుభావుడు: ఆయనకు హరిహరనాథుడు కనబడ్డట్టు మనకూ కనిపిస్తాడా?" అనుకుంటూ నిద్రపోతే, ఆవాంఛ చీకటి పలవలు పెట్టుకుని అతని కిడేర్లనట్లు కల రాగూడదూ? అట్లా వచ్చిందంటే అసత్యం లేదుగా? ఈసందర్భంలో నే నొక్కమాట చెప్తా విను: అబద్ధికుడని తేలిందాకా ప్రతివాణ్ని సత్యవంతు డనుకోడం మన గౌరవానికి మనశ్శాంతికి మంచి సాధనం. ఈసూత్రాన్ని నా కక్కలొచ్చిందనే ప్రతి కవిపట్లా పట్టించు.

నే: తమరట్లాగంటే సత్యాన్నాశ్రే పాటించని మాకాలలో ప్రతిసంతానాక్కలొచ్చింది. వారు ప్రత్యక్షమయ్యారు, వీరు ప్రత్యక్షమయ్యారు అంటాడుగా!

పె: అన్నీవోయ్, నీ కేంబాధ? వాడి కర్మానవాడు పోతాడు!

నే: చిత్తం, చక్కగా చలిసింది. మారి, తమ గ్రంథానికి, మన చరిత్రకు కాలసిద్ధాంతమెంతండి?

పె: (ఆశ్చర్యపుతో) ఏ సిద్ధాంతం?

నే: కాలసిద్ధాంతం.

పె: ఏ శాస్త్రానికి సంబంధించిందా సిద్ధాంతం?

నే: కవిత్వానికీ కావ్యాలకూ సంబంధించింది.

పె: నాయనా, మేమూ ఏదో వేదాలు, పురాణాలూ, కరుశాస్త్రాలూ, నేర్చాంగాని వాట్లో, వాటిక ర్మం కాబోలు, యేమనాలి, వాటి అపరిపూర్ణప్రజ్ఞాన ప్రబోధన్లో ఈ సిద్ధాంతం తాకదే! ఏమిటది? కొంచెం విపులం చెయ్ నాయనా!

నే: నన్ను వెక్కిరిస్తున్నారో, నిజంగా అడుగుతున్నారో తెలీలా?


పె: నాయనా, నీకన్నా యెన్నో శతాబ్దాలు పెద్దవాణ్ణి: నిన్నెక్కిరిస్తానా? నిజంగా తెలీకే అడిగా. ఆ సిద్ధాంతాన్ని మాగ్రంథానికి పట్టించడు; బాగా అర్థమౌతుంది నాకు.

నే: షేక్స్పియర్ మహాకవని ఆంగ్లంలో నొక మహాకవుండేవాడు. ఆయన ముప్పైయారు నాటకాలు, కొన్ని కావ్యాలు వ్రాసాడు. ఆయన కవితావిమర్శకు లా నాటకాల్లో ప్రతి నాటకాన్ని తీసుకుని దీన్లో చిత్రించిన కాల

(18-వ పేజీ చూడుడు)

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
... రాజమండ్రి

యుద్ధానికి పూర్వపు
దరలకన్న తక్కువ



స్విస్ మేడ్. సరిగా టైంచూపును. ప్రతీదీ 8 ఏళ్లు గ్యారంటీ. రాళ్లు అమర్చబడినది.

| | |
|---|---|
| గుండ్రం లేక చతురం క్రోమియంకేసు | రు. 20/8 |
| ,, ,, మేలిరకం | రు. 25/- |
| బల్లపరుపు ఆకారం క్రోమియంకేసు | రు. 30/- |
| ,, మేలిరకం | రు. 38/- |
| రోల్డుగోల్డు (10 సం॥ గ్యారంటీ) | రు. 55/- |
| రెక్టాంగ్యులర్, టాను, వంపుగలది | |
| బ్రైట్ క్రోమియం కేసు | రు. 42/- |
| రోల్డుగోల్డు (10 సం॥ గ్యారంటీ) | రు. 60/- |
| 15 రాళ్ళ రోల్డుగోల్డు | రు. 90/- |

అలారం టైంపీసు
ధర రు. 18/-, రు. 22/- మేలిరకం రు. 25/-
బిగ్ బెన్ రు. 45/- పోస్టేజి అదనము

H. DAVID & CO.,
Post Box No. 11424, CALCUTTA.

# అల్లసాని పెద్దన

(10-వ పేజీ తరువాయి)

మెంత అని విమర్శించారు. ఆ విమర్శలు చదివి నప్పట్నుంచీ, మనవాంళ్లా నాటక కాలనిర్ణయ సిద్ధాంతం మన గ్రంథాలగ్గూడా పడ్తుందా లేదా ని విచారించడ మారంభించారు.

పె: ఊహూ—

నే: ఆగండి తాతగారూ, నన్ను చివరిల్లా చెప్పనీండి ఆ సిద్ధాంతాన్ని తమ గ్రంథానికి పట్టిస్తే:—'ఒకనాటి కుతపకాలమునందుఁ' అన్నారు కాబట్టి ఆ కాలమందు యోగి వచ్చాడన్నమాట: తర్వాత ప్రవరుని అలవాట్నుబట్టి భోజనానంతరం తీర్థయాత్రా సంభాషణ జరిగుండాలి: అది జరిగంతర్వాత సిద్ధుడు మందు రాసిపోవాలి: 'ఆ మందిడి యతడరిగిన భూమీసుఁడరిగె' అనడంవల్ల నాడే ప్రవరుడు హిమవత్పర్వతాని కెళ్ళుండాలి: "మధ్యాహ్నముం డెల్పెడుఁ" అనడంచేత, అతిథిపూజకోసం రెండు ఝాముల్లైతేగాని భోం చేయరుకదా. మధ్యాహ్నమంటే రేమిటా అని—

పె: కాలసిద్ధాంతమంటే యిదా! తెలిసింది. హిమవత్పర్వతంలో నెంతకాలమున్నాడు, తర్వాత సూర్యాస్తమయవర్ణ నంటిగదా, ఆ మర్నాటి హిమగంతిపర్యటనం, వరూథినీ దర్శనం, సంభాషణ అన్నిటికీ వ్యవధివుందా, పైకథా కాలపరిమాణ మెంతా, అనికాదూ మీ సిద్ధాంత ప్రయోగం?

నే: (సంతోషంతో) చిత్తం, సూక్ష్మగ్రాహులు: తమరు చూపిస్తే అంటుకుపోతారు!

పె: (ముక్కుమీద వేలేసుకుని) నీ చూపిస్తే అంటుకుపోవడం చల్లగా వుండా! ఇదేం సిద్ధాంతం! యిదేం పాపకర్మం! ఏమిటీ?! తెల్లాళ్ళ వాఙ్మయానికి పట్టిందీ యీ తెగులు! దాన్ని మన వాఙ్మయానిగ్గూడా పట్టించాలనీ మీరంధి?! రామరామా! ఇట్లాటి విమర్శొస్తుందని మేమంతా యెరక్క రాస్తిమే! ఏమిటీ? ఒక్కొక్క కావ్యంలో కథ యెంత కాలపరిమాణాన్ని నిరూపించాడనా? వెయ్యేండ్లవుతుంది, నూరేండ్లవుతుంది, యేడా దౌతుంది, నెలౌతుంది, దిన మౌతుంది, లేకపోతే ఒక్క ఘడియో, విఘడియో, రెప్పపాటో అవుతుంది. ఈ కాలపరిమాణం తెలియడంవల్ల నయ్యే రసపోష ణేది, జ్ఞానాభివృద్ధేది? మేమింవాకన్న చెత్తను పోసుజేయడం క్రింది కృషన్నమాట— ఓరి, మీ విమర్శ బంగారంగానూ! (కొంచె మాగి) సరే, మీ సిద్ధాంతదృష్ట్యా మా గ్రంథాన్ని విమర్శిద్దాం. దాన్లో కథ జరిగి కొన్ని కోట్ల సంవత్సరాలైంది. ఒకడి చిన్నతనంలో జరిగిందే మనస్సుకుబట్టే విషయమైతే నిన్నో మొన్నో జరిగినట్లుండే, కవి అంత మనస్సుకు పట్టలేనికథ నెత్తుకోనేయెత్తుకోడే. ఎత్తుకున్నప్పుడిప్పుడు జరుగుతున్నట్లు వ్రాస్తేగాని అది సర్వాదరణీయంకాదే. అట్లాటప్పుడు దానికాల పరిమాణ నిర్ణయానికి దిగితే ఆకర్షేమాగుతుంది? తర్వాత ఒక కథలో వెనుక జరిగిందీ, ముందు జరిగిందీ, ఇప్పుడు జరిగిందీ ఉండొచ్చునే భూత భవిష్యద్వర్తమానకథాసరళులకు విపరీతకాల పరిణామ వ్యత్యాసా లుండొచ్చునే అవన్నీ మీ సిద్ధాంతంతో కొల్చిచూస్తే దాంతోనే ప్రయోజనం వెలగబడ్తుంది. కాదయ్యా, ఓపికపట్టి పనిలేనివా డెవడో కూర్చుని చూరుస్తాడు ఎందుకు పనికొస్తుందది. తద్దృష్ట్యా పరీక్షించి లోపాలోపాలు మీరంతా నిర్ణయిస్తా రనుకుందాం. దాంతో మా మనుచరిత్రకు వన్నె తరుగుతుందా, వాసి తరుగుతుందా? మీ విమర్శనాశక్తి బాగుందనుపిస్తుందా?

నే: అదేమండీ? కాలసిద్ధాంతవిమర్శతో నాంగ్లవాఙ్మయ మెంత పెరిగిందనుకుంటారు!

పె: ఔనౌనాన్నాయనా! రవ్వ ఒక పలుకులాగుంటుంది కాని అడ్డమైన నెత్తా పోగుజేస్తే పెద్ద కుప్పవుతుంది.

నే: తమకా సిద్ధాంతం పనికిరాదన్నమాట.


పె: (కొంచెముండి) పనికిరాం దన్నమాటేమిటి.—పట్టి పనికిమాలిన సిద్ధాంత మన్నమాట. ఈ కథలో ముందు భాగానికి తర్వాతి భాగానికి బహుశా యింతకాలం జరిగుంటుందని యెవడైనా ఛాందసవ్యాఖ్యాతంటేం బాగుంటుందేమో కాని మిగతావారికది నిరర్థకం.

నే: పోనీండి తాతగారూ: మరొక విషయం:—ఆ గ్రంథం ద్వితీయాశ్వాసమంత బాగుండవేం మిగతా ఆశ్వాసాలు.

పె: ఇట్లాటి శంకల కేమని సమాధానం? గడుసుతనంగా ఆదిబాగుంది కాబట్టి, అందామంటే సమాధానం కాదైపాయ్! ఏదో విప్పి చెబితేగాని నీకు సంతుష్టిగానుండదు కాబట్టి చెబ్తాపట్టు. మొదట కథకూడా ఒక వస్తువే. ఏ వస్తువుకైనా రుచి సమగ్రంగా వుంటుందా? చిన్న ఉదాహరణం వంకాయ. తొడిమ దగ్గర రుచి మిగతా చోట్ల నుండదు. ఆ కథకంతా మూలమా ఆశ్వాసంలో ఉంది. మిగిల్న భాగాలకంటే అక్కడి కథ రసవంతమైంది. అందుకని మిగిలిన వాట్లోకంటే రుచిమంతంగా వుంది. కాని గ్రంథాన్నట్లా పరిశీలించగూడదు. మిగతా ఆశ్వాసాల్లో నున్న విషయాల్ని తీసుకుని అవి యితరత్రా కనుపించి నటువంటి విషయాలకంటే బాగున్నాయో లేదో చూడాలి. వేట నుదాహరణంగా తీసుకో. వాఙ్మయంలో నున్న వేటలకు మా వేటకు నేలాటి పోలి కుందో గమనించాలి. అప్పుడు తేల్చాలి. మా మత మేమిటంటే, చదువుకోవడానికి వినడానికి మీ కా ఆశ్వాస మెంత యింపుగా గనబడ్డా మిగతావి వాట్లో నున్న విషయరసవత్తరీత్యా దానికి తీసిపోవు. దానికొక్క వెసలిక చిక్కింది, అందులోని చక్కని శృంగారం. శృంగారరసం అందరికి నచ్చినట్లు మిగిల్నవి నచ్చవు. దాన్లోకూడా వరూధినికద్దనడం, ప్రవరుడు వద్దనడం మా శక్తి వంచన లేకుండా వర్ణితాలయ్యాయ్. అట్లాటి ప్రసంగం అందరికి విన నింపుగా వుంటుంది కాబట్టికూడా దాని ఆధిక్యత యేర్పడింది. ఇతరాశ్వాసాల్లో విషయాలపట్లకూడా మనసా అట్లాటి అభిమానమే పట్టించుకుని విమర్శిస్తే అవి దానికి తీసిపోవని మే మన్నది నీకు నచ్చక తప్పదు.

నే: గ్రాహ్యమైంది. ఇక—తమరు వరూధిన్నన్యాయం చేసారని మేమంతా అనుకుంటాం.

పె: ఇది పెద్ద శంకే. దీనికి మనుచరిత్ర శిల్పాన్నంతా విమర్శించాల్సొస్తుంది. ఐనా స్థూలంగా ముచ్చటిస్తా. ఆమెనెట్లా అన్యాయం చేసా? ప్రవరుడిచేత ఊఁ అనిపించలేదనా? అట్లాగైతే ప్రవరుణ్ణిమటు కన్యాయం చేయలా అట్లాటి కామినితో ప్రసంగం కుదిర్చి? పవిత్రశీలుణ్ణి, కామప్రపూర్ణయైన కాంతామణిని ఏకాంతంగా తారసిల్లజేస్తే యే యవస్థ కలుగుతుందో దాన్ని వర్ణించాం. అందులోది? జరిగిం దన్యాయమైతే అది యీశ్వరుడికే తోచిందా అన్నట్లు తర్వాతి కథలో నతని స్వరూపంతోనే ఆ కామిని వాంఛ తీరింపిగా? అసలు ప్రవర



ఆక్టింగ్ గవర్నర్ జనరల్‌గా అధికారాన్ని స్వీకరించిన అనంతరం, మంత్రివర్గసభ్యుల అభినందనల నందుకొంటున్న శ్రీ రాజగోపాలాచారిగారు.

డన్నావ్. అతని పనైపోయిందికాబట్టి అతని సంగతి మళ్లీ తడవాల్సినపని లేకుండా పోయింది.

నే: (కొంచెం విచారించి) బాగుందికాని తమరూ జరిగిం దన్యాయమా అనుకున్నట్లు "మహీసురాధము డహంకృతితోనని రోష భీషణ స్ఫురణవహించెనో యన నభోమణి దాల్చె గషాయ దీధితిన్" అన్నారేం? అదంతా నేను మీకు వరూధినిపట్ల గలిగిన సానుభూతికి ప్రబల నిదర్శనమనుకుంటున్నా. నేనే గాదు మా కాలం వాండ్లు చాలామం దట్లా గనుకుంటారు.

పె: ఓరీ మీ కాలంవాండ్లు చాలా మందితో మాకు చావొచ్చిందే? తోచిన విమర్శనల్లా విసురారే! ఏమాలోచిం చన్నా రట్లా? వర్ణన్ను కథతో గలిపితే యింకా అందంగా వుంటుందని చేసిందాన్ని మా సానుభూతిక్రింద తిప్పారూ? కవిమనస్సు కథలో లీనమై తిరుగుతుంది. ఆ సందర్భంలో నట్లా వ్రాస్తే బాగుంటుం దని వ్రాసాం. రసపోషణకు చిక్కిన వీలును వదలుకునే కవి కవౌతాడా? అట్లాగాకుండా ప్రవరునివంటి పవిత్రుణ్ణి యీ కామినిట్లా చేస్తుందా అని సూర్యుడికి కోప మొచ్చిందంటే యెట్లా వుంటుంది? అదీ అనేవాండ్లమేమో పైకథ ట్లా జరక్కుంటే. ఏదోవిధంగా ఆ కోర్కె యీడేర్తుందా లేదా? అట్లా సూర్యభగవానునకే కోప మొచ్చిం దనడంలో దానిసూచనకుగూడా వీలుందా లేదా? అందుకనికూడా అట్లా వ్రాశాంగాని ప్రకృత విషయం జరిగిన కథనుగురించిన న్యాయాన్యాయ పరిశీలన మేమాత్రం లేదు.

నే: బాగా తెలిసింది. తమ వర్ణన్లు కొండవీటి చాంతాళ్లా వుంటాయేం? కుప్తంగా జేయక పొయ్యారా?

పె: (ఆశ్చర్యంతో) ఏమిటీ? కొండవీటి చాంతాళ్లా!

నే: అవునండీ. సూచనాస్వరూపమైన వర్ణనే రసవంతమని తెల్లాడిమతం.

పె: ఏమిటీ? తెల్లాడిమతమా?! వాడిమతాన్నే అనుష్ఠించి మీరంతా వాడిదేశం పోరాదూ యీ పనికిమాల్ని దేశంలో నుండకుండా? సమస్త విషయాల్లో వాడి సిద్ధాంతాల్నే అనుసరించ రాదూ ఇట్లా మ్మా ప్రాణాధీయకుండా?! ఏమిటే వర్ణన్లు కొండవీటి చాంతాళ్లా? వాట్ని సరిగ్గా చదివారూ, చదివితే అర్థంచేసుకున్నారూ. ఓపిగ్గా జదివితే ఒక్కొక్కటందంగా వుందా లేదా? సాంప్రదాయాన్ని పరీక్షించారా యెప్పుడైనా? వాల్మీకివ్యాసుల వర్ణనెట్లా వుంటాయ్? మంచివస్తువులకు బారెడేసి వర్ణన్లుంటాయ్. మనపడ్గదుల్లో వున్న పటాలన్నిట్నీ వరపెట్టి వేలగడ్తారు. నగల్తొస్తే రకరకాల నగలూ వేస్తారు. విందొస్తే వింత వింత పదార్థాల్ని సంతరించి వంట జేయిస్తారు. ఉపన్యసిస్తే పూర్వపక్షా లన్నిట్నీ రాద్ధాంతాలు చేసి సిద్ధాంతం జేస్తారు. ఒకటేమిటి, ప్రతిదాన్లో పరిపూర్ణత కోసం పాటుపడ్తారు. ఈ సాంప్రదాయం కవితావర్ణన కెందుకు బట్టదూ? పొరుగింటిపుల్లగూరకు మల్లే మాకూర లేదన్నట్లుంది.

నే: అదేమిటండీ పొరుగింటివంట బాగుంటే మన మట్లా వండుకుంటే తప్పాండీ?

పె: తప్పని ఎవరన్నారు? వండుకోండట్టాటిది, మీ యిష్టమొచ్చినట్లారగించండి. మా అమ్మమ్మట్లా వండేది కాదుకాబట్టి ఆమె వంట బాగుండే దనొద్దు. ప్రకృతం తెల్లాడిరాత బాగుంటే అట్లాగే రాసుకోండి, మాకేం లోపం? దాని పాప పుణ్యాలెరుగని మమ్మెల్లెందుకు విమర్శించడం? మా రాతలు బాగుండ్లే దనుకుంటే వాట్ని చదువుకో బోకండి.

నే: అమ్మ నాయనో! అట్లాగంటే యెట్లా గండ్లోయ్! మాకన్న ఆధారమంతా మీ వ్రాతలైతే. అయి బాబో! మేం వాట్ని వదలేమండోయ్!


పె: అయితే ఎక్కడెక్కడో కొత్తల్లూచి, అది మా పూర్వులకు లేదని వాండ్ల నెక్కిరించకండి. సరే; ఇక నేను పొయ్యేదా?

నే: చిత్తం. తమర్తో ఇంకా చాలా మాట్లాడా లనుకున్నాను. ఇంత శ్రద్ధోం దనుకోలా.

పె: సరే, రేపురా.

నే: చిత్తం. వెళ్లివస్తా.

(నిష్క్రమణ)



ఎలిజబెత్ - మౌంట్ బాటన్ వివాహం జరిగిన వెస్ట్‌మిన్‌స్టర్ ఆబీ

# అల్లసాని పెద్దన

(8 వ పేజీ తరువాయి)

పె: ఏమో యేం జెప్పాడో మే మెరగం.

నే: తమ మాలికంత బాగుండదు లెండి.

పె: బాగుండకేం, బాగుండకుండేనేం? మా కెందుకా సంగతి?

నే: ఎంత చిరాకు తాతగారికి! తర్వాత, రాయలవారికి వైష్ణవమత మభిమాన మని తమరు వైష్ణవం పుచ్చుకున్నారా?

పె: ఇదుగో, నీ వ్యవహారం ప్రతిని మించు తోంది! ఏమిటి ఆయన కభిమాన మని మా మతాన్నే మార్చుకునే టంత వ్యక్తుల మను కున్నావా? మాకు మనస్సా లోఁటంటే యేమీ చేసేవాళ్లం గాం.

నే: పోనీండి. సంపసాల నృసింహకవి విషయ మేమిటండీ?

పె: ఏ త్తావా కథ? ఏడ్తకుండా వుండ మను కుంటూనే వున్నాం. మీ రంతా ఛ్చే మను కుంటావా?

నే: ఏ గా లేదు: ఆయన కవిత్వం బాగుండని మీ క్కీర్తి లోంచి అయన్ను రాయలవారిదగ్గర చేర్చకుండా చేసా రని, దాంతో ఆయన చాలా నొచ్చుకుని వెళ్లాడని.

పె: (ముక్కుమీద వేలేసుకుని) అరి మీ కాలంబంగారంగాను! పుక్కిటిపురాణాల్ని మే శిర్రికాలకే? ఏమిటీ మా కాయన మీద యిర్ష్యా? మేం ఆయన్ను చేర్చకుండా జేసాం! అల్లా అనుకోవడంలో—మా సంగతల్లా వుంచు అదీ యిప్పుడే యోచుకుందాం, రాయలవారు ర్వవహారం చేస్తున్నారని, యెరుగున్నారా? రాయలు నోట్లో వేలెట్టే కరవనేరని అమాయకుడుకాడు: పండితుడు కవి; రాజ్యంలో జరిగే సమస్తం స్వయంగా చూచుకునే అలవాటున్నవారు: నా విషయం సర్వం నా కంటే ఆయనకే ఎక్కువ తెలుసు. అట్లాటి ప్రభువుకు ఈర్ష్యచేత నే కొక పాత్రుణ్ణి చేరనీలేదని అనుమానం తోస్తే ఊరుకుంటారా? ఇది మహానగరం గాని అడవికాదే? చివరకెవరూరుకున్నా బట్టుమూర్తూరుకునేవాడా? అట్లా వుంచని. మా క్కీర్తి యెందుకు? మా కవిత్వం కన్నా అయన్ది బాగుందనా? నీ వాయన రాసిన గ్రంథాన్ని చదివావా? అదెట్లా సుందిమా దెట్లాగుంది? కాక, అయ్యో మా కొచ్చే మెప్పు బహుమానాలు ఆయనకొస్తాయేమో అనుకుని చేశామంటే, అంతక్రితమే అవన్నీ సమగ్రంగా మాకు ముట్టాయే? ప్రపంచాని కెప్పుడూ ఒక పెద్దరోగ ముంది: ఎవరుపును కటికిన్నమ్మకుంది. ఎవర్ని గురించైనా చెడ్డమాట లాడుకోవడానికి ముందం జేసుంది.

నే: చిత్తం. తమ గ్రంథాన్ని మొదట్నుంచి చివరివరకు ఒక్క బిగిని కూర్చొని అప్రయత్నముగా నట్లా వచ్చిందా, యేమన్నా ప్రయత్నం జేసారా.

పె: ఏమిటీ చచ్చు ప్రశ్న! ప్రయత్న మేమిటి, కవిత్వ మేమిటి? ఏదీ ప్రయత్నించి యెవరిచేతనైనా వ్రాయించండి చూద్దాం. ఏదో వచ్చింది, వ్రాసా మంతే.

నే: మనుచరి త్రొక్కటే వ్రాశారా?

పె: ఒక్కటే వ్రాయడ మేమిటి? ఎన్నో వ్రాసుంటాం. జ్ఞాపకం కూడాలా. అదొక్కటే మిగిలివుంది. దానికే పేరొచ్చింది. నలుగురు వ్లులు పుడితే అంతా ఒకమోస్తరుగా వుంటారా?

నే: అదేమిటండీ వ్యాసులవారివన్నీ వున్నాయిగా!

పె: ఏమిటీ, ఆ మహర్షితో మాకుపోలికా. వారెక్కడా మే మెక్కడా! వారి పదిశ్లోకాల విలువుండదే మా గ్రంథమంతా! వారు మహానుభావులు.

నే: వారెక్కువ వారా? విద్యారణ్య స్వామెక్కువవారా?

పె: ఈ రోగం మీకాలంవాం డ్లందరికి వుందను కుంటా! వా రెక్కువా, వీ రెక్కువా? దాన్ని కనుక్కోడానికి కావలసిన శక్తి సామర్థ్యాలున్నాయా మనకు? వేదం కూర్చారువారు, భాష్యం వ్రాశారు వీరు. అంతటితో ఆపితే బాగుంటుంది గాని, వా రెక్కువా వీ రెక్కువా యేమిటి? వారే వీరేమో, సరా!

నే: కావచ్చు. తమ రీనగరంలో నెక్కడుండేవారు?

పె: (దృష్టి నేకాగ్రంజేసి) పంపాపురంలో శ్రోత్రియంగానుండే బ్రాహ్మణులంతా అక్కడ్నే వుండే వాళ్లు, విరూపాక్షస్వామి సన్నిధి, నదీ చేరువ అని, అప్పు డక్కడా వుండేవా? ఏమి చెబితే నీ కర్థమౌతుంది. ఆ వైభవ మంతాపోయి శిలాలేర్పడ్డ యీ రోజుల్లో.

నే: పాపం తమ కదంతా తల్చుకుంటే యెట్లా నుంటుందో యిపుడు.

పె: ఎట్లా నుంటుందో యేమిటి—దాన్నెట్లా వర్ణించను! ఇంతకూ భరత ఖండంలో నిట్లాటివెన్ని జరిగిపోయినాయి! వాటిన గురించి విచారం నిష్ప్రయోజనం. ఇదేనా గతించిన సామ్రాజ్యాల్లో నిదొకటేనా! గతించిన ప్రభువులుండీ ప్రభువు లొక లెక్కా! ఏమి యీ కాలం మట్టిజరుగుతూనుంటుంది. యేం జేస్తాం?

నే: చిత్తం. రాయలవారు తమకు విహితులు కదా, తమతో నేదీ దాచేవారు కారనుకుంటా. వారి కోర్కె లన్నిట్లో పెద్ద కోరి కేది?

పె: చిక్కు ప్రశ్నే. వారికి కోరిక లేమిటి? ఏ కోరిక వారికి తీరదు!

నే: అదికాదు స్వామీ, సామ్రాజ్య విషయంలో.

పె: ఓహో! ముఖ్య రాజకీయోద్దేశమా? తురకలకు కృష్ణదాటి రాకుండా చేద్దా మని, విజయనగరాన్ని హైందవ వర్తానికి కేంద్రంగా జేద్దామని. కృష్ణను దాటనీయకుండ దానికి చివర చివరకు విజాపురంమీద దండెత్తి అక్కడనే వాళ్లనోడిస్తే హాయిగా వుంటుందని జయించు కొచ్చారు. కేంద్రం చేయడానికి చాలా ఆలోచన్లు చేసారు. ఏం చెయ్యడానికి వారి కాయుర్దాయం మఖ్యాయుర్దాయమైంది, పాపం!

నే: ఔనండీ పాపం! వారికవిత్వం సాఫీ తక్కువేమండీ?

పె: సాఫీ తక్కువే. దానితీ రంత: వారి వాక్కు కూడా యూసగా కొంచెం బెట్టుగా వుండేది. మితభాషి, అంతా పదిమాటల్లో నసే దొక్కమాటతో దేస్చేవారు. ఆ లక్షణం కవిత్వానికి పట్టింది.

నే: తమ రెప్పుడైనా సవరించ మనేవారా వారు వ్రాసిన గ్రంథాన్ని?

పె: మాచేత సవరింపించుకోవడ మేం కర్మమోయ్ వారి కవిత్వాన్ని? వారు గొప్ప పండితులు. ఎప్పుడైనా యేదైనా మాకు మిగిలిన కవులకు చదివి వినిపిస్తే "స్వామీ అంతకన్నా యింకి బాగుంటుం దేమో"నని మే మెవరిమైనా అంటే సరసంగా విని అంగీకరించే వారు. మా కొక ప్రభువుతో సంభాషిస్తున్న ట్లుండేదే కాదు: ఏదో మిత్రునితో మాట్లాడినట్లుండేది.

నే: అన్నట్టు సంగతులు! ఇంకా—తమకు మహా వ్యాపకులని అడుగుతున్నా—తమకు తెలియకుండుండదని, తిమ్మరుసు మంత్రిగారే మాత్రం వారండీ?

పె: ఏమాత్రంవా రేమిటి? వా రీమాత్రంవా రనడానికి దగ్గ శక్తిమా కెక్కడుంది! కవిత్వం చెప్పేవాళ్లం కొబట్టి యేదైనా మనస్సుకు బట్టిందా న్నమభవించగలం. వార ప్పుడప్పుడు వ్యవహారాల్లో ప్రదర్శించే ప్రతిభాచమత్కారం మాకు పూర్తిగా అనుభవేద్యమై పూర్వం చాణక్యుడు రాక్షసుడు మొదలైన ప్రతిభావంతుల చరిత్రలు జ్ఞాపకానికొచ్చేవి. స్థూలంగా చెబుతా విను. ఆ మహనీయుడు రాక్షస చాణక్యుల నీతిని, మంత్రాంగాన్ని పుణికి పుచ్చుకున్నాడు. వారికి ప్రజలంటే ప్రేమ, ప్రభువంటే విశ్వాసం.

నే: అట్లాగైతే యెందుకండీ రాయలవారు వారి కండ్లె వ్రగా గాల్చిన యినుపకడ్డీలతో బొడిపించి వార్ని చివరకు చెరబెట్టారట?

పె: (విపరీతమైన ఆశ్చర్యాన్ని కనబరుస్తూ) ఏమిటీ! ఏమిటీ! మళ్లీ చెప్పు! అట్లాటి విధమాటన్న అభాజను డెవడు! (మండిపడుతూ) వాణ్ణి నాకు చూపిస్తే నా బ్రహ్మత్వం కానేపు మరచిపోయి వాణ్ణి హత్యచేస్తా. ఎట్లా, ఎంత మాటన్నాడు. ఎవడువాడు? ఆ కథంతా చెప్పు.

నే: వాడొక పోర్చుగీసుబాటసారి. రాయల కుమారుడు కొరకతి చెం కారని, అది తిమ్మరుసుగారు చేయించిన విషప్రయోగఫల మని, దాని క్రాగ్రహించి శ్రీ వారు వార్ని ట్లా చేయించారని—

పె: (నోరు మోచుకుంటూ) అవ్వా, అవ్వా, అవ్వా! మీ పోర్చుగీసువాడు తరులబడా! మీ పరిశోధకో న్మారం మితిమీరుతూంది! అట్లాటి మాట నమ్మడానికి మీకాలంవాళ్లు కాస్తకిత్వం ఉప్పగా నశించిందనుకుంటా. రాయల కుమారుడు మృతినొందటం నిజమే గాని, వారికి మంత్రిగారెందుకు విషప్రయోగం జేయిస్తారు? దానివల్ల ప్రయోజనమేం? లేక స్వయంగా పరిపాలించే జవా ర సులకు రాజ్యమిప్పిస్తామనా? పిల్ల మేకా లేని తానే రాజ్యాపహారిస్తామనా? ఉన్నన్నినాళ్లు పితృసఖ్యంలో గౌరవించావే రాయలవార్ని. అట్లాటి ప్రభువునట్ల నాయన అటువంటి ఘోర కార్యం సంకల్పించు కుంటారా? అయితే పట్టుబడ్డ తర్వాత మరణదండన విధించక నీవన్న క్రూరదండన విధిస్తారా? చేయదలచు కొన్నవాట్లు, చేయాల్సిన రాచకార్యాల్నన్నీటిని నెరవేర్చి దిక్కుంగా మంత్రిత్వం జేసి చివరకు వాన ప్రస్థం పుచ్చుకున్న మహానుభావుని పట్ల నెట్లాటి ఘెంటాలపు మాట పుట్టింది! మీకు సత్యా సత్యనిర్ణయానికి విదేశీయు లెక్కడ దాపురించారా! వాండ్లకు మన మాటలే, కేళ్లే తెలీక వెర్రిమొర్రిగా వ్రాస్తుంటారు! ఎంతమాట విన్నాను, హరిహరి!

నే: పోనీండి. కవులకు తిమ్మరుసుగా రంటే కోపమెందుకండీ?

పె: కోపమేమిటే! ప్రతి త్వాష్ట్రిడికి ఆయన బహుమానా లివ్వలేదని?

నే: తమర్ని బహూకరించేవారా?

పె: నాకు మనస్సెప్పి నన్ను బిడ్డకు మల్లే ఆదరించేవారు. అంతకన్నా వారు చెయ్యాల్సిన బహుమాన మేమిటి? వారివద్ద కెళ్ళినప్పుడల్లా, వారు కనబడ్డప్పుడల్లా మాకు మా గురువు గారిదగ్గరా, నాన్నగారిదగ్గర వున్న ట్లుండేది.

నే: చిత్తం. రాయలవారు తమర్ని పద్యం చెప్పమంటే యిరి, గావా లని గావాలి; లేకుంటే కవిత్వమెట్లా వస్తుందన్నారేం? వారికట్లాగంటే కోపం రాలా?

పె: కోపమేమిటే! ప్రభువుల కోపము మొస్తుందని ముకిస్తే వాడేం కవి? అవసరమైతే బ్రహ్మనే లక్ష్యపెట్టం. అట్లాగున్నే. వారే అడిగితే యేం జెప్పేవాండ్లమో? అంతకంటే మృదువుగా అవన్నీ లేవాకో, యిప్పు డెట్లా చెప్పమా అని సందేహిస్తున్నా మనేవాళ్లం. వాయగాదా అడిగింది—వారి అల్లుడు అళియ రామరాజు. చిన్నవారు. మేమంటే బాగా ప్రేమించి మమ్మల్ని పూజించేటంత గౌరవం జూపించేవారు. ఆయనోకరోజు 'స్వామీ' పద్య మంటే యేదో తొందర్లోవుండి అట్లా చెప్పి పోయినా.

నే: రామరాజుగారంటే జ్ఞాపక మొస్తూంది. వా రట్లాటివారేనాండీ?

పె: ఎట్లాటివా రోయ్! అదా—అదొక లెక్కా: చిన్నతనం దాన్నంత పాటించాలి సిందికాదు.

నే: అంటే యెట్లాగండీ? చివరకు సామ్రాజ్యాన్ని కూలద్రోసిన వ్యసనం!

పె: అయితే నేం జేద్దాం? సామ్రాజ్యం మటుకు కర్మబద్ధంగాదా?

నే: ఔనండి.

పె: మే మిక వెళ్తాం: నీవు మంచివాడవ్. ఎప్పుడైనా ఆహ్వానిస్తే వస్తుంటాంలే.

నే: తమ కక్కడ కాలక్షేప మెట్లాగండీ?

పె: దాని కేమోయ్. మమ్మల్నెరుగున్న వాండ్లెందరో వుంటారు!

(నిష్క్రమణ)


## ఆర్థిక, వ్యాపార విషయాలు

(16 వ పేజీ తరువాయి)

37 లక్షల టన్నులు ఆక్రమిత ప్రాంతకోరకు అమెరికన్ సైనికాధి కారులు తెప్పించు కున్నారు; 26 లక్షల టన్నులు లోకోద్ధరణ సంఘంద్వారా యూరోప్‌లోని పీడిత ప్రజలకు పంచిపెట్టారు; మిగతా 1 కోటి 90 లక్షల టన్నులు వివిధ దేశాలు డబ్బుకు కొనుక్కుపోయినవి. సగరుకు అమ్మిన ధాన్యంలో 32లక్షల టన్నులు బ్రిటన్; ఇతర అమెరికా దేశాలు 21 లక్షల టన్నులు; భారత దేశం 10 లక్షల టన్నులు; మిగతా దేశాలన్నీ కలసి 66 లక్షల టన్నులు ఖరీదు చేసినవి.

గత జూలై నెలనుంచి అమెరికన్ పరిశ్రమల ఉత్పత్తికూడా పెరుగుతున్నది. మోటారుకార్లు, రేడియోలు, గృహోపకరణములు ఇదివర కెన్నడు లేనంత ఎక్కువగా ఉత్పత్తి చేయబడుతున్నవి. గత అక్టోబరు నెలలో నిరుద్యోగుల సంఖ్య మొత్తం 17 లక్షలు; ఇప్పుడు ఇంకా చాల తగ్గిపోయి దని తెలుస్తున్నది. వ్యవసాయేతర వృత్తులలో వున్నవారి సంఖ్య మొత్తం 4 కోట్ల 32 లక్షల 10 వేలు. ఈ సంఖ్య ఇంత ఎక్కువగా ఇదివర కెన్నడూ లేదు. పనిచేయగల కార్మికుల సంఖ్య మొత్తం 5 కోట్ల 92 లక్షలని అంచనా వేశారు. వీరిలో చాల మంది స్వంత పనులలోనే వుంటున్నారు. తక్కినవారు వ్యవసాయంలోను, వ్యవసాయేతర వృత్తులలోను వున్నారు. గత ఆగష్టు నెలనుంచి పట్టణాలలోని కార్మికులకు, పల్లెలలోని కార్మికులకు అందరికీ జీతాలు బాగా పెరిగినవి. కొత్తగా కడుతున్న ఇండ్ల సంఖ్యకూడా చాలా ఎక్కువగా పెరిగింది. గత సంవత్సరం 4 లక్షల 40 వేలు కొత్త ఇండ్లు కట్టబడినవి; ఈ సంవత్సరం 8½ లక్షలు కొత్త ఇండ్లు కట్టబడు నని తెలుస్తున్నది. జీతే షాపార్లు, వ్యక్తుల జీతములు ఇంత బాగా పెరిగి పోతున్నా, జీవన వ్యయము, జీవితావసరముల ఖరీదు చాల తక్కువగా పెరిగినది.


### రాళ్లు అమర్చిన లివరు వాచీలు



అన్ని వాచీలు స్విట్జర్లండులో తయారైనవి. సరిగా టైం చూపును, గట్టి మెషినరీ, మన్నిక గలవి. అందమైన ఆకారము. ప్రతిదీ 7 ఏండ్లు గ్యారంటి. క్రోమియం కేసు రు 18/8- మేలురకం రు21/- 4 రాళ్లు రెక్టాంగ్యులర్ షేప్ క్రోమియం కేసు రు 33/- 7 రాళ్లు రు 38/- మేలురకం రు 41/- 15 రాళ్లు క్రోమియం కేసు రు 61/- రోల్డు గోల్డు 10 ఏళ్లు గ్యారంటి 7 రాళ్లు రు 48/- మేలురకం రు 52/- ఆటోమాటిక్ రు 66/- 15 రాళ్లు రోల్డుగోల్డు రు 82/- పోస్టేజి 12 అణాలు. రెండువాచీలకు పోస్టేజి ఉచితము. క్యాటలాగులు అయిపోయినవి.

**యు. ఎస్. ఏ. ఫౌంటెన్ పెన్ను**

అనేకరంగులలోను డిజైనులలోను దొరకును. ధర రు 3/8- మీడియం రు 4/8- సుపీరియర్ రు 5/8- బెస్టు రు 7/8- గోల్డు ప్లేటెడ్ పాళీ ఎక్‌స్ట్రా 6 అణాలు. సుపీరియర్ రు 1/- 14 క్యారట్ రు 2/- క్యాటలాగులు అయిపోయినవి.

**THE MODERN WATCH CO., (A.P.**
Post Box No. 12220, Calcutta 5.

### నెరసిన వెంట్రుకలఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేద చికిత్స. తెల్లని, రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచమైయుండిన రూ 2-8-0; మధ్యరకమైయుండిన రూ 3-8-0; పూర్తిగా యుండిన రూ 5-0-0.

గమనింపు:-ఇది మెదడుకు కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము.

**Bharat Kalyan Aushadhalaya,**
No. 18, P. O. Katri Sarai, (Gaya